# AIIMS Bibinagar Celebrates 3rd Annual Day

## వైద్య విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### -తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్

*బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ కళాశాల విద్యార్థులు కష్టపడి కాకుండి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మూడో వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వాసిగా కళాశాల వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన ఉండాలని, కళాశాలలో విఢ్యారుధలు స్నేహ భావంతో ఉండాలని కోరారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియాతో మూడో వార్షికోత్సవం సంబంధించిన మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వైద్య విద్యార్థులకు మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎయిమ్స్ ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి స్వామిని ప్రతి ఒక్కరు పూజిద్దాం ఎయిమ్స  ఆస్పత్రికి, మన అందరికి అండగా ఉంటారు అని జస్టిస్ లక్ష్మణ్ గుర్తు చేయడం పట్ల ఆయనకు ఉన్న భక్తిని వ్యక్తం చేశారు. అంతకు ముందు వార్షికోత్సవ వేడుకలు జ్యోతి




ప్రజ్వలన చేసి ప్రాంరభించారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా గత మూడు సం.రాల కాలంలో నిర్వహించిన అభివృద్ధి పనులు రానున్న రోజుల్లో చేపట్టనున్న పనుల గురించి వివరించారు. ఎయిమ్స్ భవన నిర్మాణానికి రూ.1056 కోట్లు నిధులు మంజూరు కాగా మొదటి విడతలో రూ.312 కోట్లతో పనులు మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. రానున్న రెండేళ్లల్లో పూర్తి స్థాయిలో ఎయిమ్స్ పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, డీన్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెంట్ నిరజ్ అగర్వాల్, ఈవెంట్ మేనేజింగ్ నోడల్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, డా॥శ్యామల, అపర్ణ, మధులత, వైద్య విద్యార్థులు తదితరులున్నారు.

Date: 11/03/2023, Edition: Nallagonda(Nallagonda dist), Page: 16
Source : https://epaper.vaartha.com/

ఆంధ్రప్రభ

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్

**బీబీనగర్, మార్చి 10 (ప్రభ న్యూస్):** ఎయిమ్స్ కళాశాల విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మూడో వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ పాల్గొన్ని ఎయిమ్స్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వాసిగా ఎయిమ్స్ మూడో వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన ఉండాలని కళాశాలలో విద్యార్థులు స్నేహ భావంతో ఉండాలని కోరారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తో మూడో వ వార్షికోత్సవం సంబంధించిన మ్యాగజైన్ ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన వైద్య విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఎయిమ్స్ ఆవరణలో ఉన్న ఆంజనేయస్వామి స్వామిని ప్రతి ఒక్కరూ పూజిదాం ఎయిమ్స్ ఆసుపత్రికి మనఅందరికి అండగా ఉంటారు అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ గుర్తు చేయడం పట్ల ఆయనకు ఉన్న భక్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు వార్షికోత్సవ వేడుకలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా గత మూడు సంవత్సరాలలో నిర్వహించిన అభివృద్ధి పనులు రానున్న రోజుల్లో ఏర్పాటు చేయనున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎయిమ్స్ భవన నిర్మాణానికి 1056 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా మొదటి విడతలో 312 కోట్ల రూపాయలతో పనులు మొదలు పెట్టినట్లు రానున్న రెండేళ్లలో పూర్తి స్థాయిలో



మాట్లాడుతున్న జస్టిస్ కె.లక్ష్మణ్

ఎయిమ్స్ పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, డీన్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నిరజ్ అగర్వాల్, ఈవెంట్ మెనేజింగ్ నోడల్ అధికారి మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ శ్యామల, అపర్ణ మధు లత, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Date: 11/03/2023, Edition: Nalgonda, Page: 13
Source : https://epaper.prabhanews.com/